అంత్యక్రియల్లో పాల్గొన్న ఎఫ్‌డీసీ చైర్మన్ ఒంటేరు ప్రతాప్‌రెడ్డి

మృతుడి కుటుంబాన్ని ఒంటేరు పరామర్శ

తూప్రాన్, అక్టోబర్ 24: తూప్రాన్ మున్సిపాలిటీ పరిధిలోని తాత బాపన్‌పల్లికి చెందిన బీఆర్ఎస్ నాయకుడు దామరంచ ప్రభాకర్ రెడ్డి తండ్రి పెంటారెడ్డి మృతి చెందాడు. విషయం తెలుసుకున్న ఎఫ్‌డీసీ చైర్మన్ ఒంటేరు ప్రతాప్‌రెడ్డి బాధిత కుటుంబసభ్యులను పరామర్శించి, అంత్యక్రియల్లో పాల్గొన్నారు. ఆయన వెంట తూప్రాన్ పట్టణ అధ్యక్షుడు సతీశ్‌చారి, బీఆర్ఎస్ నాయకులు ఉన్నారు.

చెరువులో పడి వ్యక్తి మృతి

నర్సాపూర్, అక్టోబర్ 24: ప్రమాదవశాత్తు చెరువులో పడి ఓ వ్యక్తి మృతి చెందిన ఘటన మండలంలోని చిప్పల్‌తుర్తిలో ఆదివారం జరిగింది. ఎస్సై శివకుమార్ కథనం ప్రకారం వ్యవసాయం చేసుకునే చిప్పల్‌తుర్తి గ్రామానికి చెందిన కుర్మ కుమార్ (31) ఆదివారం రాత్రి 8:30 సమయంలో మల విసర్జనకు గ్రామ సమీపంలో పెద్దచెరువు వద్దకు వెళ్లి, ఇంటికి రాకపోలేదు. అనుమానంతో కుటుంబ సభ్యులు చెరువులో వెతకిన అచూకీ దొరకలేదు. సోమవారం చెరువులో గాలించగా కుమార్ మృతదేహం లభించింది.

చిలిపిచెడ్‌లో 'మీసేవ' కేంద్రంను ప్రారంభిస్తున్న ప్రజాప్రతినిధులు

'మీసేవ' కేంద్రం ప్రారంభం

చిలిపిచెడ్, అక్టోబర్ 24: చిలిపిచెడ్‌లో సోమవారం 'మీసేవ' కేంద్రాన్ని వైస్ ఎంపీపీ విశ్వంభర స్వామి, మండల ప్రజాప్రతినిధులతో సర్పంచ్ లక్ష్మిదుర్గారెడ్డి ప్రారంభించారు. దసరా పండుగ సందర్భంగా చిలిపిచెడ్ పీఏసీఎస్ భవనంలో నిర్వాహికుడు గోపాల్‌కు మంజూరైన మీసేవ కేంద్రంను నాయకులు ప్రారంభించారు. కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ ధర్మారెడ్డి, చిట్కుల్ సర్పంచ్ గోపాల్‌రెడ్డి, నాయకులు కిషన్‌రెడ్డి, సంగయ్య, గ్రామస్తులు పాల్గొన్నారు.

గుర్తుతెలియని వ్యక్తికి చికిత్స

చికిత్స పొందుతున్న గుర్తుతెలియని వ్యక్తి

రామాయంపేట, అక్టోబర్ 24: పట్టణంలోని ప్రభుత్వ దవాఖానలో గుర్తుతెలియని ఓ వ్యక్తికి పోలీసులు ప్రభుత్వ దవాఖానలో చికిత్సలను అందిస్తున్నారు. మంగళవారం చిన్నశంకరంపేట మండలం ఖాజాపూర్ శివారులో రోడ్డు పక్కన ఓ వ్యక్తి పడి ఉండడంతో అటుగా రామాయంపేటకు వస్తున్న కొందరు రామాయంపేట పోలీసులకు సమాచారం అందించారు. ఎస్సై.రంజిత్ ఆధ్వర్యంలో పోలీసులు అక్కడి చేరుకుని ఆ వ్యక్తిని రామాయంపేట ప్రభుత్వ దవాఖానకు తరలించి చికిత్సలు అందిస్తున్నారు. చికిత్స పొందుతున్న వ్యక్తిని ఎవరైనా గుర్తుపడితే పోలీసులను సంప్రదించాలని ఎస్సై తెలిపారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నామని వెల్లడించారు.

అదుపుతప్పి ట్రాక్టర్ బోల్తా

రామాయంపేట, అక్టోబర్ 24: ఆదుపుతప్పి ట్రాక్టర్ బోల్తా పడి ఒకరికి తీవ్రగాయాలైన సంఘటన రామాయంపేట మండలం తొనిగండ్లలో మంగళవారం జరిగింది. పోలీసులు, గ్రామస్తుల కథనం ప్రకారం గ్రామానికి చెందిన ఒత్తుగారి బాబు ట్రాక్టర్‌ను డ్రైవింగ్ చేసుకుంటూ ఇంటికి వస్తుండగా, ప్రమాదవశాత్తు రోడ్డు పనులు జరుగుతున్న డైనేజీలో ట్రాక్టర్ అదుపుతప్పి పడిపోయింది. ప్రమాదంలో బాబుకు తీవ్రగాయాలు కావడంతో రామాయంపేట మండల కేంద్రానికి తరలించి చికిత్సలు నిర్వహించారు. మెరుగైన వైద్యం కోసం హైదరాబాద్‌లోని ఓ ప్రైవేటు దవాఖానకు తరలించారు. రామాయంపేట పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

బీఆర్ఎస్ పార్టీ కార్యాలయం ప్రారంభం సందర్భంగా నినాదాలు చేస్తున్న పార్టీ శ్రేణులు

గజ్వేల్ సీఎం కేసీఆర్ అడ్డా..

● బీఆర్ఎస్ పార్టీ కార్యాలయం ప్రారంభోత్సవంలో మున్సిపల్ చైర్మన్ రాఘవేంద్రగౌడ్

తూప్రాన్, అక్టోబర్ 24: గజ్వేల్ ముఖ్యమంత్రి కేసీఆర్ అడ్డా అని, లక్ష మెజారిటీని కేసీఆర్‌కు కానుకగా ఇచ్చేందుకు ప్రతి నాయకుడు, కార్యకర్తలు వచ్చే నెల రోజులు కృషి చేయాలని మున్సిపల్ చైర్మన్ రాఘవేందర్ గౌడ్, మండలాధ్యక్షుడు బాబుల్‌రెడ్డి పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. తూప్రాన్ పట్టణంలోని నర్సాపూర్ చౌరస్తా వద్ద ఏర్పాటు చేసిన బీఆర్ఎస్ పార్టీ కార్యాలయాన్ని మున్సిపల్ చైర్మన్, మండల పార్టీ అధ్యక్షుడు ప్రారంభించారు. ఈ సందర్భంగా పార్టీ కార్యాలయం ముందు టపాసులు పేల్చి, ఒకరికొకరు మిఠాయిలు తినిపించుకున్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి ఏర్పుల లక్ష్మణ్, కౌన్సిలర్లు మామిడి వెంకటేశ్, శ్రీశైలం గౌడ్, బాణాపురం రాజు, నాయకులు సత్యలింగం, తలారి మల్లేశ్, దుర్గారెడ్డి, వెంకట్‌గౌడ్, సర్గల శ్రీనివాస్, శ్రీకాంత్ చారి, ఏర్పుల బాల్‌రాజ్, సత్తార్ తదితరులు పాల్గొన్నారు.

కనులపండువగా శోభాయాత్ర

మెదక్ రూరల్/అల్లాదుర్గ్/రామాయంపేట/చిలిపిచెడ్/, అక్టోబర్ 24: తొమ్మిది రోజుల పాటు భక్తి శ్రద్ధలతో నిర్వహించిన దేవీ శరన్నవరాత్రి ఉత్సవాలు సోమవారం వైభవంగా ముగిశాయి. మెదక్ మండల పరిధిలో మాచవరం, మంబోజిపల్లిలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అమ్మవారి శోభాయాత్ర కనులపండువగా సాగింది. గ్రామాల్లో పురవీధుల్లో భజనలు, మహిళలు, చిన్నారులు నృత్యాలు చూస్తూ అమ్మవారి శోభాయాత్రను నిర్వహించారు. అనంతరం మంజీరానదిలో నిమజ్జనం చేశారు. కార్యక్రమంలో సర్పంచ్ గంజి ప్రభాకర్ ప్రజాప్రతినిధులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు. రామాయంపేట పట్టణంతోపాటు మండలంలోని డి.ధర్మారం, కోనాపూర్, అక్కన్నపేట తదితర గ్రామాల్లో దుర్గామాతలను నిర్వాహకులు ఘనంగా ఊరేగింపు కార్యక్రమాలను చేపట్టారు. ఎక్కడైతే హిందూ సంస్కృతీ సంప్రదాయాలను పాటిస్తారో అక్కడ దేవత ఆశీస్సులు మనకు తోడుగా ఉంటాయని విశ్వ హిందూ పరిషత్ జిల్లా ప్రాంత ప్రాయోజక్ వాణి సక్కుబాయి, మాతృశ్రీ జిల్లా అధ్యక్షురాలు అనంతలక్ష్మి, వీహెచ్‌పీ జిల్లా అధ్యక్షుడు సత్యం అన్నారు. మంగళవారం రామాయంపేటకు విచ్చేసిన వారు రామాయంపేట పట్టణంలోని గొల్పర్తి రోడ్డులో దుర్గామాత సన్నిధిలో పూజా కార్యక్రమాలను చేపట్టి యజ్ఞ హోమాలను నిర్వహించారు. చిలిపిచెడ్ మండలంలోని అజ్జమర్రి, అంతారం, ఫైజాబాద్ గ్రామాల్లో ఏర్పాటు చేసిన దుర్గామాతల శోభాయాత్రలు కనుల పండువగా సాగాయి.

అల్లాదుర్గ్: దుర్గామాత శోభాయాత్రలో గడ్డిపెద్దాపూర్ గ్రామస్తులు

రామాయంపేటలో దుర్గామాత ఊరేగింపు

మంబోజిపల్లిలో అమ్మవారి శోభాయాత్ర వేడుకలు

చిలిపిచెడ్: అజ్జమర్రిలో శోభాయాత్ర దృశ్యం

తీర్థప్రసాదాలు స్వీకరిస్తున్న జడ్జి అనిత

బగలాముఖి శక్తిపీఠంలో జడ్జి పూజలు

శివ్వంపేట, అక్టోబర్ 24 : మండలంలోని శివ్వంపేటలో కొలువుతీరిన శ్రీబగలాముఖి శక్తిపీఠంలో మంగళవారం నర్సాపూర్ మున్సిఫ్ కోర్టు జడ్జి అనిత ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా అమ్మవారి ఉపాసకులు శాస్త్రుల వెంకటేశ్వరశర్మ ఆలయ మర్యాదల ప్రకారం సన్మానించి తీర్థప్రసాదాలు అందజేశారు.

మహంకాళి అమ్మవారికి పూజలు చేస్తున్న మహిళలు

దుర్గాదేవి అవతారంలో మహంకాళమ్మ

రామాయంపేట, అక్టోబర్ 24: పట్టణంలోని దుర్గామాత ఉత్సవాల్లో భాగంగా మహంకాళి ఆలయంలో అమ్మవారిని దుర్గాదేవి అవతారంలో అమ్మవారు భక్తులకు దర్శనం ఇచ్చారు. సోమవారం భక్తులు అమ్మవారిని పట్టు వస్త్రాలతో అలంకరించారు. భక్తులకు ఆలయ కమిటీ చైర్మన్ పాండురంగాచారి తీర్థ ప్రసాదాలను అందించారు. కార్యక్రమంలో పూజారి నాగరాజుచారి, డైరెక్టర్లు రాజు యాదవ్, చింతల రాములు, మర్కు దత్తు, సిబ్బంది పాల్గొన్నారు.

శ్రీగురుపీఠం పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న శివకుమార్‌గౌడ్

శ్రీగురుపీఠం పుస్తకావిష్కరణ

శివ్వంపేట, అక్టోబర్ 24: మండలంలోని గూడూరులో త్వరలో నిర్మించబోయే శ్రీగురుపీఠం పుస్తకాన్ని శ్రీగురుపీఠం చైర్మన్, హైకోర్టు సీనియర్ న్యాయవాది శివకుమార్‌గౌడ్ సమక్షంలో వేద పండితులు శాస్త్రుల వెంకటేశ్వరశర్మ, జడ్పీటీసీ పబ్బ మహేశ్‌గుప్తా ఆవిష్కరించారు. కార్యక్రమంలో సర్పంచ్ స్వరాజ్యలక్ష్మి శ్రీనివాస్‌గౌడ్, సూర్యం కుమార్‌గౌడ్, గ్రామస్తులు పాల్గొన్నారు.

ఆర్థిక సాయం అందజేస్తున్న బీఆర్ఎస్ నాయకుడు

బాధిత కుటుంబాలకు ఆర్థిక సాయం

పాపన్నపేట, అక్టోబర్ 24: పాపన్నపేటకు చెందిన బాధిత కుటుంబాలకు ఎమ్మెల్యే పద్మాదేవేందర్ రెడ్డి రూ.5 వేలు చొప్పున ఆర్థిక సాయం అందించారు. పాపన్నపేటకు చెందిన వడ్డెర పోశవ్వ, కుంటిగారి రామవ్వలు ఇటీవల మృతి చెందగా వారి కుటుంబసభ్యులకు మంగళవారం మెదక్ ఎమ్మెల్యే తరపున మాజీ సర్పంచి ఇమానియల్ అందజేశారు.